క్లుప్తంగా

సమ్మెను విజయవంతం చేయాలి

నిజామాబాద్ సిటీ: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులు, ఆశా వలంటీర్లు విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ అన్నారు. జూలై 9న నిర్వహించే సమ్మె నోటీసును డీఎంహెచ్‌వో కార్యాలయంలో గురువారం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్య రంగాన్ని ప్రైవేటీకరణ చేస్తూ ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఆశావర్కర్లను కార్మిక చట్టాల పరిధిలోకి తీసుకొచ్చి కనీస వేతనం నెలకు రూ.26 వేలు అందించాలన్నారు. కార్యక్రమంలో రేణుక, స్వప్న, శోభ, నర్స, శ్రీలత, లలిత పాల్గొన్నారు.

గ్రామస్తులు కలిసిమెలిసి ఉండాలి

సిరికొండ: గ్రామస్తులు కలిసి మెలిసి ఉండాలని, ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎస్సై ఎల్ రామ్ సూచించారు. మండలంలోని తూంపల్లిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. అత్యాశకు పోయి సైబర్ నేరాలకు గురి కావద్దన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇందల్వాయి చెరువు తనిఖీ



ఇందల్వాయి: ఇందల్వాయిలోని పెద్ద చెరువుని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామారావు గురువారం తనిఖీ చేశారు. పదిహేను వందల ఎకరాల ఆయకట్టు ఉన్న ఇందల్వాయి చెరువు అలుగులు, తూములు, కట్ట మరమ్మతులకు సుమారు రూ. 25 లక్షల నిధులు అవసరమవుతాయని తెలిపారు. తనిఖీ నివేదికను పై అధికారులకు అందజేస్తామని త్వరలోనే నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ఆయన వెంట లస్కర్లు సాయన్న, చిన్న సాయిలు ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం

సిరికొండ: మండలంలోని మెట్టుమర్రి తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు గురువారం ప్రారంభించారు. భూమి పూజ చేసి ముగ్గు పోశారు. లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. నాయకులు బాల్‌సింగ్, రాంజీ, తిరుపతి, రాంరెడ్డి, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి భూమి పూజ



జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్‌లో రూ. 20 లక్షల నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి మాజీ సర్పంచ్ గోర్త రాజేందర్ భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామానికి హెల్త్ సబ్ సెంటర్ భవనం మంజూరు కావడం హర్షణీయమన్నారు. భవనం మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ సురేందర్ వర్మ, ఇందిరమ్మ కమిటీ మెంబర్ గుమ్మెర్ల సందీప్, గ్రామస్తులు సురేశ్, ప్రదీప్, ఏనుగు నర్సారెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



సాక్షి నెట్‌వర్క్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ పంచిపెట్టారు. విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

ఇంటిపై కూలిన వేపచెట్టు



నిజామాబాద్ సిటీ: నగరంలోని పులాంగ్ సమీపం రైతుబజార్‌లోని వేపచెట్టు ఇటీవల వీచిన బలమైన ఈదురుగాలులకు విరిగిపోయి సమీపంలో ఉన్న న్యాలం శ్రీహరి ఇంటిపై పడింది. దీంతో చెట్టును తొలగించాలని శ్రీహరి మున్సిపల్ సిబ్బందికి ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. అధికారులు స్పందించి ఇంటిపై కూలిన వేపచెట్టును తొలగించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని బాలనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంఈవో శ్రీనివాస్ ఉచితంగా నోట్‌బుక్స్‌లను పంపిణీ చేశారు. నిజామాబాద్ కు చెందిన చెందిన మధుసూదన్ అందించిన ఆర్థికసాయంతో వీటిని అందించినట్లు తెలిపారు.

మనకాలనీ.. మనపోలీస్

- ఐదో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో...
- కాలనీకో పోలీస్ కానిస్టేబుల్
- ప్రజలతో మమేకమవుతూ ముందుకు



రేణుకానగర్‌లో కాలనీవాసులతో మాట్లాడుతున్న ఎస్సై గంగాధర్ (ఫైల్)

ఖలీల్‌వాడి: నగరవాసులతో మమేకమయ్యేందుకు పోలీస్‌శాఖ వినూత్న కార్యక్రమం చేపట్టింది. సీపీ పోతరాజు సాయిచైతన్య ఆదేశాల మేరకు ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ బూక శ్రీనివాస్ పర్యవేక్షణలో పోలీసులు మన కాలనీ.. మన పోలీస్ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. నగరంలోని ఐదో టౌన్ పీఎస్ పరిధిలో ఉన్న 18 కాలనీల్లో 18 మంది పోలీస్ ఆఫీసర్లను నియమించారు. పోలీసులు ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున కాలనీలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తారు. దీంతో ఏవైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కారం చేస్తారు.

ఫుట్ పెట్రోలింగ్‌లో సమస్యలు గుర్తింపు

కాలనీ పోలీసులు ఫుట్ పెట్రోలింగ్ ద్వారా కాలనీలో స్థానికులతో కలియతిరిగి అక్కడ ఉన్న సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తారు. వాటికి మరమ్మతులు చేయిస్తారు. అలాగే లేనిచోటవాటి ఏర్పాటుకు సహకరిస్తారు. కొందరు కాలనీ, తమ సమస్యల కోసం పీఎస్‌కు రాకుండా ఉండేందుకు ఈ కాలనీ పోలీసులతో సమస్యలు పరిష్కారం లభిస్తుంది.

మత్తుపదార్థాలు, దొంగతనాల నివారణకు

కాలనీతోపాటు శివారు ప్రాంతాల్లో గంజాయి, మద్యం సేవించి న్యూసెన్స్ చేసేవారిని అరికట్టడానికి, కాలనీలోకి కొత్తగా వచ్చిన వారి వివరాలు, అనుమానితులు వస్తే వారి వివరాలను సేకరించడానికి కాలనీపోలీసులు ఉపయోగపడుతారు. దీంతో దొంగతనాలు నివారించడానికి, సీసీటీవీ ఫుటేజీల ద్వారా నిందితులను పట్టుకునే అవకాశం తొందరగా ఉంటుంది.

ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏర్పడుతుంది


ప్రజలతో పోలీసులకు సత్సంబంధాలు మెరుగుపడుతాయి. కాలనీలో దొంగతనాలు, అనుమానితులు, గంజాయి వంటి మత్తుపదార్థాలను నివారించవచ్చు. కాలనీవాసులకు పోలీసుల భయం పోయి ఫ్రెండ్లీ పోలీసింగ్ ఏర్పడుతుంది.

– ఎస్సై గంగాధర్, ఐదోటౌన్, నిజామాబాద్

పోలీస్ పేరు	కాలనీ వివరాలు	సెల్‌ఫోన్ నెంబర్
టి శ్రీనివాస్‌గౌడ్(ఏఎస్సై)	జింగి తండా, నాగారం, వడ్డెరకాలనీ, ఓల్డ్‌నాగారం, డ్రైవర్స్ కాలనీ	7023207793
రమేశ్(ఏఎస్సై)	బ్రాహ్మణకాలనీ, పూజారికాలనీ, నాయిబ్రాహ్మణకాలనీ, భారతీరాణి కాలనీ	9440768871
రాజు(హెచ్‌సీ)	హజాంకాలనీ, హసీంకాలనీ	9652507758
వి రాంబాబు(హెచ్‌సీ)	ముజాహిద్‌నగర్, మాలపల్లి	8712578066
వై బానయ్య(హెచ్‌సీ)	మహమ్మదియకాలనీ, మమ్మదేవినగర్	9951196643
అజయ్‌కుమార్(హెచ్‌సీ)	ఖల్లారోడ్డు, మొగులపురా, శ్రీనివాస్‌నగర్ కెనాల్ కట్ట	8712532721
కె ఆనంద్	శాంతినగర్, అమన్‌నగర్, నుర్సాత్‌నగర్,	9848836484
ఎ మోహన్	లలితాంబ టెంపుల్, త్రివణ గణేశ్‌కాలనీ	9949364096
బి విజయ్‌కుమార్	చంద్రబాబునాయుడుకాలనీ, ఇంద్రాపూర్, సంతోష్‌నగర్	9440556620
జి సచిన్	శ్రీనగర్ కాలనీ 1,2,3	9849909257
బి గణేశ్	50 క్వార్టర్స్, రాజీవ్‌గృహకల్ప, 80 క్వార్టర్స్	9848546302
పి ప్రదీప్‌కుమార్	సాయినగర్ రోడ్డు నంబర్-1,2,3	9000573842
గుగిల్ల రవి	రేణుకనగర్, ఆనంద్‌నగర్, వాల్మీకినగర్	9912983825
ఎస్ ప్రశాంత్	హనుమాన్‌నగర్, వర్ని ఎక్స్‌రోడ్డు, సీతారాంనగర్, న్యాల్‌కల్ రోడ్డు, అయోధ్యనగర్	7386668551
మల్లెపూల నరేశ్	300 క్వార్టర్స్, డీఎస్ కాలనీ	7995936387

నేటి చిత్రం

పగలే వెన్నెల..



ఎల్లమ్మగుట్ట ఎల్ఐసీ కార్యాలయం సమీపంలో వెలుగుతున్న వీధి లైటు

నిజామాబాద్ సిటీ: బల్దియా ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలుస్తున్నారు. కేవలం రాత్రి సమయంలో మాత్రమే వెలగాల్సిన వీధి లైట్లు దినమంతా వెలుగుతూనే ఉన్నాయి. నగరంలోని కొన్ని కాలనీల్లో మాత్రం వీటిని సూర్యుడు ఉదయించిన తర్వాత కానీ ఆఫ్ చేయడం లేదు. తాజాగా ఎల్లమ్మగుట్టలో ఎల్ఐసీ కార్యాలయం సమీపంలోని విద్యుత్ పోల్‌లో వెలుగుతున్న లైట్. అంతేకాకుండా నగరంలోని చాలా ప్రాంతాల్లో వీధి లైట్లు వెలగడం లేదు. బల్బులు కాలిపోయినా కొత్తవి బిగించడం లేదు. విద్యుత్తును ఆదా చేయాల్సిన అధికారులే ఇలా విద్యుత్‌ను వృథా చేస్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ విషయమై స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

నిజామాబాద్ అర్బన్ - 95531 30597 | నిజామాబాద్ రూరల్ - 97053 46541

కాలూరులో పారిశుధ్య పనులు అస్తవ్యస్తం



నిజామాబాద్ సిటీ: కార్పొరేషన్ పరిధిలోని కాలూరు, ఖానాపూర్ గ్రామాల్లో పారిశుధ్య పనులు అధ్వానంగా ఉన్నాయంటు కాలూరువాసులు మున్సిపల్ కమిషనర్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. కాలూరు సమీపంలోని రెడ్డిక్యాంప్, కోటయ్య క్యాంప్‌లోకి పారిశుధ్య కార్మికులు రావడం లేదరన్నారు. డ్రెయినేజీలు శుభ్రం చేయక పోవడంతో దుర్గంధం వ్యాపిస్తోందన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఫోన్ చేసినా సరైన స్పందన కరువైందన్నారు. ఖానాపూర్ రోడ్డు నుంచి కాలూరు వరకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలని కోరారు. కమిషనర్‌ను కలిసిన వారిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ అగ్గు భోజన్న, భాగారెడ్డి, నిమ్మగడ్డ శ్రీనివాస్‌రావు, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

అడవుల రక్షణకు సమన్వయంతో ముందుకు



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సురేశ్‌కుమార్

మోపాల్: మండలంలో అడవుల పరిరక్షణకు ఫారెస్టు, పోలీసు శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్తాయని సీఐ సురేశ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని నర్సింగ్‌పల్లిలో ఫారెస్టు, పోలీసు అధికారుల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. సీఐ సురేశ్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలో అటవీప్రాంతాన్ని రక్షించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లు నరకకుండా అవసరమైన భద్రతను అటవీశాఖకు అందించేందుకు సిద్ధంగా ఉంటామన్నారు. సమావేశంలో ఎఫ్ఆర్‌వో రాధిక, ఎస్సై యాదగిరిగౌడ్, సెక్షన్ ఆఫీసర్లు సాయికుమార్, మానస, బీట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలకు సిద్ధం కావాలి



సమావేశంలో మాట్లాడుతున్న పద్మ

సిరికొండ: కార్మికవర్గ రాజ్య స్థాపనే టీయూసీఐ లక్ష్యమని, శ్రమజీవులు సంఘటితమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్ఎల్ పద్మ అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ట్రేడ్ యూనియన్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా ప్రథమ మహాసభలను గురువారం నిర్వహించారు. సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మ మాట్లాడుతూ.. దేశంలో శ్రమ జీవులను శ్రమదోపిడీకి గురి చేస్తు యాజమాన్యాలు కుబేరులు అవుతున్నారని పేర్కొన్నారు. పాలక వర్గాలు కార్మికుల పక్షాన కాకుండా కార్పొరేట్ల జపం చేస్తున్నాయని విమర్శించారు. బీడీ, జీపీ కార్మికులు ఇక్కడ ప్రధాన కార్మిక వర్గంగా ఉందని వారి పక్షాన టీయూసీఐ సమరశీల పోరాటం నిర్వహిస్తుందని తెలిపారు. నాయకులు ప్రభాకర్, ముత్తెన్న, దేవరాం, రామకృష్ణ, రమేశ్, దామోదర్, బాబన్న, సాయారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతకు ప్రాధాన్యం ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న విపుల్‌గౌడ్

నిజామాబాద్ రూరల్: స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. నగరంలోని రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ అధ్యక్షతన నియోజవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి విపుల్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి గ్రామంలో ప్రచారం చేపట్టి పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో కిరణ్ అనుపాల్, ఆకాశ్‌రెడ్డి, మోతె నవీన్‌రెడ్డి, ఎండీ ఇర్ఫాన్, సొప్పరి వినోద్, పురుషోత్తం, తూర్పు రాజేశ్, నడ్కుడ వెంకటేశ్, సతీశ్ రెడ్డి, దమా సుమన్, కాల్పోల్ వంశీ, మైలారం మధు, మొట్టల రాము, జీవన్ నాయక్, చౌకి వెంకటేశ్, రోహిత్ గౌడ్, కేతావత్ తిరుపతి, రవి నాయక్, సంజీవ్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

సిర్‌పూర్‌లో బడిబాట ముగింపు ఉత్సవాలు



మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో బడిబాట ముగింపు ఉత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సత్యనారాయణ, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాగమణి మాట్లాడుతూ.. బడిబాటలో భాగంగా బడీడు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలించిందన్నారు. 42 మంది విద్యార్థులను ఈ ఏడాది నూతనంగా నమోదు చేయించడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, వసంత, అనురాధ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐబీఎస్ఎస్ మండల అధ్యక్షుడిగా శంకర్



మోపాల్: ఆలిండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడిగా కులాస్‌పూర్ తండాకు చెందిన ఎం శంకర్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు గురువారం మోపాల్ మండల శివారులో ఆలిండియా బంజారా సేవా సంఘం సమన్వయ కమిటీ అధ్యక్షుడు కెతావత్ యాదగిరి నాయక్, ఎలక్షన్ కన్వీనర్ బాబుసింగ్, బాబురాం, కెతావత్ మోహన్ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు కెతావత్ యాదగిరి మాట్లాడుతూ.. ఏఐబీఎస్ఎస్ మండల ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

నూతన కార్యవర్గం..

ఏఐబీఎస్ఎస్ మోపాల్ మండల అధ్యక్షుడిగా ఎం శంకర్ నాయక్, ప్రధానకార్యదర్శిగా వెంకట్రాం నాయక్, ఉపాధ్యక్షులుగా సురేశ్ నాయక్, సురేందర్, కోశాధికారిగా సదాశివ్, జాయింట్ సెక్రటరీగా రఘునాథ్, రాము, సంస్కృతి కార్యక్రమాల సెక్రటరీగా జీవన్, కార్యవర్గ సభ్యులుగా దేవి నాయక్, నిత్య నాయక్, గోవింద్ నాయక్, దేవి సింగ్, చరణ్ మహరాజ్, సర్దార్ మహరాజ్ తదితరులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గానికి నిజామాబాద్ ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, యాదగిరి తదితరులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో గిరిజనులు, తండాల పెద్దలు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రేమ్‌కుమార్



సుభాష్‌నగర్: బీజేపీ ఎడపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా బ్రాహ్మణపల్లికి చెందిన ప్రేమ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం నగరంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రేమ్‌కుమార్‌కు ఎంపీ ధర్మపురి అర్వింద్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ బలోపేతానికి మరింత కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమానికి కృషి



సుభాష్‌నగర్: దేశంలోని అన్నివర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ అన్నారు. గురువారం నగరంలోని అర్సాపల్లిలో రైతుల రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన స్వామి యాదవ్ కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. వ్యవసాయ ఆధారిత రంగాలను కూడా అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోదీ అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. ఓబీసీ మోర్చా రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో రచ్చబండ కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కొర్వ రమేశ్, తోడెల నవీన్, గంగాధర్, జగన్, మారుతి, పరుశరాం, సత్యనారాయణ, రాజ్‌కుమార్, రైతులు ముచ్కూర్ హన్మాండ్లు, చీమల రాజు, నాయక్వాడి సుధాకర్, శ్యామ్‌రావు, శివరాం, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందజేత

నిజామాబాద్ అర్బన్: నగరంలోని దుబ్బ పాఠశాలలో ఇటీవల పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రేమ్ సూపర్ మార్కెట్ అధినేత శ్రీనివాస్ తన తండ్రి జ్ఞాపకార్థంగా పురస్కారాలు అందించారు. డీఈవో అశోక్ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు పురస్కారాలను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,600	వెండి(కిలో)	1,11,000
22 క్యారెట్స్	91,020	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
జిర్కీసుకాయ	100	150	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	60	గోబిపువ్వు	40	60
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	చిక్కుడుకాయ	60	80

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
- స్క్రీన్-1 కుబేర(తెలుగు)-1.30, 7.30
- స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.45,
- 8 వసంతాలు(తెలుగు)-4.30, 10.40
- స్క్రీన్-3 కుబేర(తెలుగు)-4.20, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
- స్క్రీన్-1 ఎలియో(3డీ తెలుగు)-10.15
- ఎలియో(3డీ ఇంగ్లీష్)-4.20
- కుబేర(తెలుగు)-12.40, 6.45, 10.25
- స్క్రీన్-2 హౌ టు ట్రైన్ యువర్ డ్రాగన్ (3డీ తెలుగు)-10.05 గు)-10.05
- 8 వసంతాలు(తెలుగు)-12.50
- కుబేర(తెలుగు)-3.45
- సితారే జమీన్ పర్(హిందీ)-7.25, 10.50
- స్క్రీన్-3 కుబేర(తెలుగు)-10.00
- సితారే జమీన్ పర్(హిందీ)-1.40
- బాలేరినా(తెలుగు)-5.05
- 28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-7.50
- సితారే జమీన్ పర్(తెలుగు)-10.30
- స్క్రీన్-4 సితారే జమీన్ పర్ -10.05, 4.10
- 28 ఇయర్స్ లెటర్(ఇంగ్లీష్)-1.30
- 8 వసంతాలు(తెలుగు)-7.35, 10.30

విజయ్ కుబేర | దేవి సితారే జమీన్ పర్
నటరాజ్ సితారే జమీన్ పర్ (హిందీ)
లలితామహల్ 8 వసంతాలు

సంక్షిప్తం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



సుభాష్‌నగర్: నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 64 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా గురువారం పంపిణీ చేశారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, సుధీర్, ఇప్పకాయ కిశోర్, మధు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



నిజామాబాద్‌నాగారం: సంపూర్ణ ఆరోగ్యానికి యోగా సాధన చక్కని మార్గమని ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. జిల్లా ఆయుష్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రూపొందించిన గోడప్రతులను ఎంపీ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఆయుష్, నోడల్ అధికారి జె గంగాదాస్, జిల్లా యోగా అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, సంగీత, బాలశేఖర్, డాక్టర్ తిరుపతి, డీపీఎం వందన, పురుషోత్తం, సంగీత, రమేశ్ పాల్గొన్నారు.

డీఆర్‌డీవోను కలిసిన నాయకులు



నిజామాబాద్ అర్బన్: అడిషనల్ డీఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన మధుసూదన్‌ను ఎల్-1, ఎల్-2 యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవి, శ్రీను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి గిరీశ్ కుమార్, సభ్యులు ఉన్నారు.

కొత్త రేషన్‌కార్డులు వెంటనే మంజూరుచేయాలి

నిజామాబాద్ సిటీ: అర్హులైన పేదలకు వెంటనే కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి నీలం సాయిబాబా డిమాండ్ చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. అర్హులకు వెంటనే రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో శివకుమార్, మోహన్, బీరయ్య, సాయిలు, శ్రీనివాస్, ఇమ్రాన్, ప్రసాద్, సంజీవ్ మల్లేశ్, రైస్, వకీల్, సాదక్ పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు అండగా ఉంటా

నిజామాబాద్‌నాగారం: వ్యాయామ ఉపాధ్యాయులకు అండగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్ అన్నారు. గురువారం టీఎన్జీవోస్ భవనంలో వ్యాయామ ఉపాధ్యాయ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఒలింపిక్ సెక్రెటరీ బొబ్బిలి నర్సయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.